
## రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు



వివరాలు 02లో..

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక


# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 02, జూన్ 2024 | పేజీలు: 04

# కమిషనర్ రాకతో నిన్న ఐటీడీఏ నిన్న కళకళ.. నేడు వెలవెల..

- మార్పు అంటే ఇదేనేమో?
- నిన్న హల్‌చల్.. హడావుడి చేసిన అధికారులు ఎక్కడ పోయారయ్యా..

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)–చారకొండ వెంకటేష్ జూన్ 1:





తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి నల్లమల్ల మన్ననూరు గ్రామంలో ఉన్న చెంచులక్ష్మి మ్యూజియం, పండిత్ నరేంద్ర జి భవనం ను సందర్శించిన అనంతరం ఐటిడిఏ, మాడా కార్యాలయంలో సంబంధిత జిల్లా ఉన్నతాధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. కమిషనర్ రాకతో జిల్లా యంత్రాంగం కదిలి వచ్చి తమ తమకు కేటాయించిన సీట్లలో దర్శనం ఇచ్చారు. కార్యాలయం ఎప్పుడు చూసినా మూగబోయినట్లుగా దర్శనం ఇచ్చేది... అలాంటిది గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి రాకతో కార్యాలయం శుక్రవారం కళకళలాడింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనులు సంబంధిత అధికారులను చూసి మా కోసం ఇంత మంది పనిచేస్తున్నారా అన్నట్లుగా ఒక్కసారిగా అవాక్కయ్యారు.. ఎవరైనా ఉన్నత అధికారులు వస్తే కానీ సంబంధిత అధికారులు రారా అని పలువురు చెంచు, గిరిజన పెద్దలు ప్రశ్నిస్తున్నారు. పనుల కోసం కార్యాలయానికి వచ్చి అధికారుల చుట్టూ ఎప్పుడు ఇస్తారా అన్న విధంగా చెప్పులు అరిగేలా తిరిగిన అధికారుల ఊసే కనపడదు అని పలువురు ఆరోపిస్తున్నారు. అప్పుడప్పుడు కార్యాలయలపై రాష్ట్ర, జిల్లా అధికారులు వస్తే తప్ప అందుకు సంబంధించిన ఎవరు కనబడరని ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి.

**ఒక్కరోజే ఇంత మార్పు..**

గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శుక్రవారం మన్ననూరు పర్యటనలో ఐటిడిఏ కార్యాలయంలో మిగతా 2లో..

# గ్రోమోర్ ఎరువుల సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్) –జూన్ 01:

పెద్దవంగర, తొర్రూరు మండలాల లోని గ్రోమోర్ ఎరువుల సెంటర్లను పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పత్తి విత్తనాలు ఎరువులకు సంబంధించిన రికార్డులను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు అందించాలని కొరత లేకుండా రైతులకు అందుబాటులో పత్తి విత్తనాలను అందించేలా





## గ్రోమోర్ ఎరువుల సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



(మొదటిపేజీ తరువాయి..)

చూడాలని గ్రోమోర్ సెంటర్ నిర్వాహకులకు సూచించారు.. అంతేకాకుండా గ్రోమోర్ సెంటర్ ఫర్టిలైజర్ షాపులలో నకిలీ విత్తనాలు అమ్మినట్లు షాపులను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటా మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, బిజ్జాల అనిల్, మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, పెద్దవంగర మండల అధ్యక్ష కార్యదర్శులు తదితర నాయకులు ఉన్నారు.



## కమిషనర్ రాకతో నిన్న ఐటిడిఏ కళకళ.. నేడు వెలవెల..

(మొదటిపేజీ తరువాయి..)

పనిచేస్తున్న ఉన్నత స్థాయి అధికారుల నుండి కిందిస్థాయి సిబ్బంది వరకు పూర్తిస్థాయిలో విధులకు హాజరు కావడం జరిగింది. శనివారం రోజుకు అదే కార్యాలయంలో ఒకరు ఇద్దరు తప్ప ఎవరు విధులకు హాజరు కాకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని పరువులు ప్రశ్నిస్తున్నారు... ఒక్క రోజుల్లో ఇంత మార్పుని తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలా ఉంటే చెంచు, గిరిజనులు ఎలా అభివృద్ధి చెందుతారో సంబంధిత జిల్లా అధికారులే సమాధానం చెప్పాలని కోరుతున్నారు. ఇప్పటికైనా మన్ననూర్లో చెంచుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐటీడీఏ కార్యాలయం పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టి చెంచుల అభివృద్ధి కోసం సంబంధిత అధికారులు పనిచేయవలసిన బాధ్యత ఎంతైనా ఉందని మండల ప్రజలు అంటున్నారు.








# హోరాహోరీగా ఫిస్ట్ బాల్ ఫైనల్ మ్యాచ్..

- బాలుర విభాగంలో ప్రథమ స్థానం వరంగల్
- బాలికల విభాగంలో ప్రథమ స్థానం హైదరాబాద్
- ఈ నెల 5న పంజాబ్‌లో జరిగే జాతీయ ఫిస్ట్‌బాల్ టోర్నమెంటుకు తెలంగాణ జట్టు ఎంపిక
- క్రీడాకారులకు మెమెంటోస్, మెడల్స్‌తో పాటు షీల్డ్




**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**


కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బోయిన్ పల్లిలోని ప్లే గ్రౌండ్ లో 3వ ఇంటర్ డిస్టిక్ ఒన్ డే టోర్నమెంట్ తెలంగాణ ఫిస్టి బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టోర్నమెంట్స్ నిర్వహించారు. శనివారం నాడు ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠంగా జరిగింది. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి 15 జట్లు పాల్గొన్నాయి. పురుషుల విభాగంలో ప్రథమ స్థానం వరంగల్ జట్టు, ద్వితీయ స్థానం హనుమకొండ, బాలికలు విభాగంలో ప్రథమ బహుమతి హైదరాబాద్ జట్టు, ద్వితీయ బహుమతి జనగామ జట్టు కైవసం చేసుకున్నారూ. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు ఫిస్ట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్, కార్యదర్శి వెంకట్, స్పాన్సర్ రఘుచరణ్, జంపన్న రవి, క్రీడాకారులకు సర్టిఫికెట్లు, మెమొంటోస్, ఫీల్డ్ అందజేశారు. ఈనెల 5వ తేదీన పంజాబ్ రాష్ట్రంలోని జరిగే జాతీయస్థాయి పోటీలలో తెలంగాణ జట్టును ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. బెస్ట్ పర్ఫామెన్స్ చేసిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి ప్రభు కుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు భరత్ అజిత్, హెూప్స్ కోచ్ విజయ్, వివిధ జిల్లాల సెక్రటరీలు, జేపీ యువసేన నాయకులు కంపెల్లి శ్రీకాంత్, జంపన్న రాజేష్, పవన్, వరప్రసాద్, పవన్ పాల్గొన్నారు.


# రైతులకు నకిలీ విత్తనాలమ్మితే చర్యలు తప్పవు

- ఫర్టిలైజర్ షాప్ లపై నిరంతరం తనిఖీలు చేపడతాం
- ఎమ్మార్పీ ధరలకు కంటే రైతులకు అధికంగా విక్రయిస్తే షాపులు సీజ్
- అచ్చంపేట ఆర్డీవో కొణిదెన మాధవి

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, జూన్ 1:**

రైతులను విత్తనాల పేరుతో మోసం చేసి అధిక ధరలకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని అచ్చంపేట ఆర్డిఓ కొణిదేన మాధవి అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆర్డిఓ మాధవి మాట్లాడుతూ.. ఫర్టిలైజర్స్ షాప్ ల్లో రైతులకు ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రభుత్వం నుండి నాణ్యమైన విత్తనాలను రైతులకు అమ్మల న్నారు. నకిలీ విత్తనాలు రైతులకు అమ్మి మోసం చేసినట్లు ఎక్కడైనా మా దృష్టికి వస్తే వారి షాప్ లను సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి రైతులకు ఇవ్వాల న్నారు. శనివారం పట్టణంలోని రెండు షాపులపై తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇకముందు నిరంతరం ఫర్టిలైజర్ షాప్ లపై తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం విత్తనాలు రైతులకు అమ్మి మోసానికి పాల్పడితే వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం ఇస్తున్న విత్తనాలను అమ్మల న్నారు. కాలం చెల్లిన విత్తనాలు రైతులకు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో సంబంధిత ఉన్నతాధికారుల యంత్రాంగం నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ విధంగా ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ధరణి ఫోల్డర్ పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ధరణి విషయంలో రైతులు ఎవరు అపోహ పెట్టుకోకుండా ఉండాలన్నారు.





# అభాగ్యులకు ఆపద్బాంధవుడు ముద్దం

- డివిజన్‌లోని ఎవ్వరికీ ఆపద ఉన్న నేనున్నానంటూ భరోసా కల్పిస్తాడు
- స్థానిక నివాసి డొప్పరాజును ఆర్థికంగా ఆదుకున్న ముద్దం

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్‌పల్లి కంటోన్మెంట్:**

మానవసేవే మాధవసేవ అంటూ ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ, ఎంతోమందికి భరోసా కల్పిస్తున్న, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అని, హస్మంత్ పేట్ నివాసి డొప్ప రాజు అన్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ... తన ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలిపిన వెంటనే, తమ కులవృత్తికి సంబంధించిన ఎనిమిది కిలోల ఇస్త్రీ పెట్టె మరియు టేబుల్ ఇప్పించినందుకు, ముద్దం నరసింహ యాదవ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు కుటుంబ సభ్యులతో పాటు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులపై దాడులు ఆపాలి

- మీడియా సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ రసూల్

**మాడుగులపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్ 01:**

గ్రామీణ ప్రజల కోసం నిత్యం సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ మీడియా సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ రసూల్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆర్.ఎం.పి, పి.ఎం.పి లకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను జారీ చేస్తామని మాట ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు మాసాలలోనే గ్రామీణ వైద్యులకు గుర్తింపు, శిక్షణ ఇవ్వకుండానే దాడులు చేయడం మొదలుపెట్టిందన్నారు. ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులపై టి.ఏ.ఎస్.ఎం.సి దాడులు చేయడానికి తీవ్రంగా ఖండిస్తు ప్రభుత్వం తక్షణమే గ్రామీణ వైద్యులపై దాడులు నిలిపివేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వని హెచ్చరించారు.









# ఘనంగా హనుమాన్ జయంతి









**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్ 01:**

హనుమాన్ జయంతి పురస్కరించుకొని శనివారం పాటిమీద గల భక్తాంజనేయ స్వామి దేవాలయములో తొర్రూర్ హనుమాన్ భక్తమండలి ఆలయ పూజారి రేణిగుంట్ల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం ఐదు గంటలకి సుప్రభాత సేవ ఉదయం 8:30 కి ఆంజనేయ స్వామి వారికి వివిధ రకముల పండ్ల రసములతో పంచామృతములతో అభిషేకములు జరిగినవి భారీ ఎత్తున హనుమాన్ స్వాములు ఇరుముడి కట్టుకొని కొండగట్టు యాత్రకు బయలుదేరినారు తదుపరి మూలవిరాట్ స్వామివారికి చందనోత్సవము అష్టోత్తర పుష్పార్చన పత్ర అర్చన స్వామివారికి వడమాలతో హర్షలమలతో అలంకరించినారు గజలమాలలతో అలంకారం చేయడం జరిగింది ఫల పుష్ప పత్ర విశేషఅలంకరణతో స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు మహా మహా నివేదనం తాంబూలం నీరాజ మంత్రపుష్పం స్వామివారికి మరియు చతుర్వేద పారాయణం హనుమాన్ చాలీసా రామకీర్తనలు పారాయణంతో ఆలయ ప్రాంగణం మారుమోగింది తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది మధ్యాహ్నం 1: 00 గంటలకు దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం భారీ ఎత్తున దిగ్విజయం జరిగింది.. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త మండలి సభ్యులు కల్లూరి నాగేంద్రచారి గోపారపు నాగేశ్వరరావు దార నాగ శివప్రసాద్ శ్రీరామ్ రాజమౌళి దేవరకొండ కృష్ణ ప్రసాద్ భువనగిరి శంకర్ కల్లూరి ప్రకాష్ ఆమంచి సోమయ్య ఇటికెల రాధాకృష్ణమాచార్యులు రాగి శ్రీనివాస్ చారి దొడ్డ రఘు ఆమంచి దయాకర్ మేడవరపు సోమేశ్వర్ సోమయాచారి పెయింటర్ రవి బొమ్మరబోయిన రాజు బృందం హనుమాన్ స్వాములు భక్తులు పాల్గొనడం జరిగింది.

# భోగారంలో ఘనంగా హనుమాన్ జయంతి





**ఫోకస్ న్యూస్ నేటి ప్రతినిధి, తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్-భామిని రఘుపతి:**

భువనగిరి యాదాద్రి రామన్నపేట మండలం బోగారంలో గల హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక ధ్యాన జ్ఞాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అని ప్రతిరోజు అందరూ తప్పకుండా జీవితంలో ఒక భాగం చేసుకోవాలని ధ్యానం వల్ల మనిషికి ప్రశాంతత ఇటువంటి రోగాలైన కూడా నయం చేసుకోవచ్చని విజ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని ధ్యానం ద్వారా ఆత్మ చేతనమవుతుందని ప్రస్తుతం ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరికి అవసరమని ధ్యానము ద్వారా ఎటువంటి చెడు అలవాట్లు ఉన్నా కూడా తొలగిపోతాయని ఆత్మవిశ్వాసం, ధైర్యము జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలకు లాభనష్టాలకు సమ బుద్ధితో స్వీకరించగలరని ధ్యానము మనిషిని హింస నుండి అహింస వైపు అజ్ఞానం నుండి ఆత్మజ్ఞానం వైపు మానవత్వం నుండి దైవం వైపు ఉన్న స్థితి నుండి ఉన్న వైపు నడిపిస్తుందని తోట్ల దత్తు తెలియజేశారు. అలాగే హనుమాన్ జయంతి సందర్భంగా హనుమంతుడు కూడా ధ్యానము చేసిండు వాళ్ళమ్మ అంజన్న దేవి మూడు సంవత్సరాల శ్వాస మీ ధ్యాస నేర్పించింది. అందుకే హనుమంతుడు వాయు పుత్రుడు అని అంటారని హనుమంతుని యొక్క విశిష్టత తెలియజేశారు దత్తు. ఈ ఒక్క కార్యక్రమంలో (ఆలయ చైర్మన్ ) జిల్లా మార్కండేయ మానెమ్మ స్టేట్ స్టీరింగ్ కమిటీ మెంబర్ టిఆర్ఎస్ మరియు టిడిపి నుండి మారం శ్రీనివాస్ రావు గారు అత్యధిక ప్రవచనము హనుమంతుని యొక్క విశిష్టత తెలియజేశారు మరియు ఆలయ అర్చకులు పసునూరి నిత్యానంద పాల్గొన్నారు.







## తెలంగాణ ఉద్యమకారులను స్మరించుకుంటూ

# కొవ్వొత్తులతో ర్యాలీ

- గన్ పార్క్ దగ్గర ఘనంగా నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నేతలు
- ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో భారీగా తరలిన గులాబీ శ్రేణులు

**ఫోకస్ న్యూస్, ఓల్డ్‌బోయిన్‌పల్లి కంటోన్మెంట్:**

తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో మంది అమరులయ్యారని, అమరులను స్మరించుకుంటూ, మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో గన్ పార్కు కు బయలుదేరి అక్కడ అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగిందని, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తెలిపారు. గన్ పార్క్, అమర జ్యోతి స్థూపం దగ్గర కెసిఆర్ తో పాటు బిఆర్ఎస్ కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు మహిళలు హాజరై అమరవీరుల స్మరించుకుంటూ, అప్పటి ఉద్యమ గుర్తులను నెమరు వేసుకున్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ రావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్ రావు లు అమరవీరులకు క్రోవత్తులతో ర్యాలీగా వెళ్లి



ఘనంగా నివాళులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల హరినాథ్, చందు యాదవ్, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, పోచయ్య, మక్కల సత్యనారాయణ, బాలరాజు, శివ, అరుణ్, మహిళలు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- విద్యారంగ సమస్యలపై మండల విద్యాశాఖాధికారికి వినతిపత్రం
- బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దేగ అనిల్ కుమార్

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)- ఆర్.భరత్ జూన్ 01:**

అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దేగ అనిల్ కుమార్ అన్నారు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అచ్చంపేట మండల విద్యాశాఖాధికారికి పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది పట్టణంలోని ప్రవేటు పాఠశాలలో ఫీజుల దోపిడీ జరుగుతుందని ఎలాంటి అనుమతి లేకుండా ఏటా 20 నుంచి 30% ఫీజులను యాజమాన్యాలు పెంచుతూ వెళ్తున్నాయన్నారు, అడ్మిషన్ ఫీజు పుస్తకాలు విద్యాసామగ్రిని కొనుగోలు చెయ్యడం విద్యా హక్కు చట్టం ప్రకారం నేరం కానీ దానికి విరుద్ధంగా ఇష్టం వచ్చినట్లుగా ఎవరికి వారు యమునా తీరు అన్నటుగా నియమాలు పెట్టుకొని సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు పెను బారంగా మారి వారి పిల్లల చదువులపై బారం పడుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యా సంవత్సరం ప్రారంభ కాక ముందే అధిక ఫీజులు వసూలు చేసే వాటిపై కటిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ప్రమాదాల నివారణ కొరకు అగ్నిమాపక సామగ్రిని అందుబాటులో ఉంచలేకపోతున్నారు, 2009 విద్యకు చట్టం ప్రకారం ప్రతి పాఠశాల యాజమాన్యం ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల వివరాలను నోటీస్ బోర్డులో పెట్టాలి కానీ ఇవేవీ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రతి కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలో 25 శాతం సీట్లను బీసీ, ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు కేటాయించి ఉచిత విద్యను అందించాలన్నారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు రాముయాదవ్. రమేష్. ఆంజనేయులు పాల్గొన్నారు.



## తెలంగాణ అమరులకు నివాళు లర్పించిన బిఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య

**నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్:**

తెలంగాణలో తొలిసారిగా ప్రతిపక్ష పార్టీగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని బీఆర్ఎస్ నిర్వహిస్తోంది బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నేటి నుంచి మూడు రోజుల పాటు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకలు నిర్వహిస్తున్నారు ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు శనివారం గన్ పార్క్ నుంచి అమరజ్యోతి వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళు లర్పించారు ఈ ర్యాలీలో బిఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య పాల్గొన్నారు తొలుత అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించి ర్యాలీ లో పాల్గొన్నారు ఆ ప్రాంతమంతా లైట్లతో ఆకర్షణీయంగా మారింది. మరో రెండు రోజుల పాటు దశాబ్ది వేడుకలు జరగనున్నాయి. నేడు తెలంగాణ ఉద్యమ ప్రస్థానం, పదేళ్ల పాలనను ప్రతిబింబించేలా ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయనున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీశైలం ఆర్యవైశ్య మల్లికార్జున అన్నదాన సత్రానికి విరాళం

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, జూన్ 1:**

శ్రీశైల క్షేత్రంలో తెలంగాణ నుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య అన్నదాన మల్లికార్జున సత్ర అభివృద్ధి గురించి సత్రా నిర్వాహక అధ్యక్షుడు మిడిల్ రెడ్డి శ్యాంసుందర్ అన్న దానం కోసం విరాళం ఇవ్వడం జరిగింది. మన్ననూరు గ్రా మానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్యవై శ్య రీజినల్ చైర్మన్ రూ.25 వేలు విరాళంగా ఇచ్చినట్లు శని వారం ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ నాయకులు సంబు వెంకటరమణ, జూలూరి సత్య నారాయణ, శ్యాంసుందర్, నాగర్ కర్నూల్ ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## గన్ పార్క్ వద్ద అమరులకు నివాళు లర్పించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లికార్జున గౌడ్

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**



తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగం చేసి అసువులు బాసిన అమరులకు నివాళు లర్పించిన గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున గౌడ్ అనంతరం గన్ పార్క్ నుండి అమర జ్యోతి వరకు కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా రాష్ట్ర నాయకురాలు నిర్మల రెడ్డి, కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వేముల మారయ్య, రమేశ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరులకు నివాళి అర్పించిన నాయకులు

**మిర్యాలగూడ-జూన్ 01(నేటి ఫోకస్ న్యూస్):**

మిర్యాలగూడ పట్టణంలో అమరవీరుల స్థూపం దగ్గర అమరులకు నివాళి అర్పిస్తూన్న నాయకులు మారం శ్రీనివాస్, చేగొండి మురళీ యాదవ్, దాసరాజు జయరాజు, రాపోలు పరమేష్, నాగభూషణం, నాగయ్య, యాదయ్య, వెంకటేశ్వర్లు, పురుషోత్తం రెడ్డి, ఎల్.ఎన్ రెడ్డి, గణేష్ రామయ్య, జ్వాలా తదితరులు పాల్గొన్నారు.

